బీఆర్ఎస్ శ్రేణుల సంబురాలు

హుస్నాబాద్‌లో పటాకులు కాల్చుతున్న బీఆర్ఎస్ నాయకులు

సిద్దిపేట : పటాకులు కాల్చి సంబురాలు చేసుకుంటున్న బీఆర్ఎస్ నాయకులు

హుస్నాబాద్, అక్టోబర్ 30 : ప్రభుత్వం విద్యుత్ చార్జీలు పెంచి కోట్లాది రూపాయల భారాన్ని ప్రజలపై వేసే కుట్రలను బీఆర్ఎస్ పార్టీ తిప్పి కొట్టడం వల్లే ఎట్టకేలకు ప్రభుత్వం ఉపసంహరించుకున్నదని బీఆర్ఎస్ నాయకులు అన్నారు. బుధవారం హుస్నాబాద్‌లోని అంబేద్కర్ చౌరస్తాలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో సంబురాలు చేసుకున్నారు. పటాకులు కాల్చి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజితా వెంకట్, బీఆర్ఎస్ నియోజకవర్గ అధికార ప్రతినిధులు సుద్దాల చంద్రయ్య, అయిలేని మల్లికార్జున్‌రెడ్డి మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ పోరాటం ఫలితంగానే రాష్ట్ర ప్రభుత్వం విద్యుత్ చార్జీ పెంపును వెనక్కి తీసుకున్నదని అన్నారు. మున్సిపల్ వైస్‌చైర్‌పర్సన్ అయిలేని అనితారెడ్డి, మాజీ ఎంపీపీ లకావత్ మానస, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు గంగం మధుసూదన్‌రెడ్డి, పట్టణ అధ్యక్షుడు అన్వర్, మాజీ ఎంపీపీ ఆకుల వెంకట్, నాయకులు ఉన్నారు.

కోహెడలో ..

కోహెడ,అక్టోబర్ 30 : రాష్ట్రంలో కరెంట్ చార్జీలు పెంచి ప్రజలపై విద్యుత్ భారాన్ని మోపాలనే ప్రయత్నాన్ని బీఆర్ఎస్ ఆపినందుకు కోహెడ బీఆర్ఎస్ నాయకులు సంబురాలు జరుపుకొన్నారు. అంబేద్కర్ చౌరస్తాలో పటాకులు కాల్చి స్వీట్లు పంచుకున్నారు. మండలాధ్యక్షుడు పెరుగు నరేందర్‌రెడ్డి, నాయకులు పొన్నాల లక్ష్మణ్, భీంరెడ్డి రాజిరెడ్డి , తదితరులు ఉన్నారు.

సిద్దిపేటలో..

సిద్దిపేట, అక్టోబర్ 30 : తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం విద్యుత్ చార్జీలు పెంచి ప్రజల నడ్డి విరిచాలని చూస్తే బీఆర్ఎస్ పోరాడి దాన్ని అడ్డుకుందని ఇది ముమ్మాటికీ బీఆర్ఎస్ పార్టీ విజయమేనని సిద్దిపేట మాజీ మున్సిపల్ చైర్మన్ రాజనర్సు, పార్టీ పట్టణ అధ్యక్షుడు కొండం సంపత్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పాల సాయిరాం అన్నారు. సిద్దిపేట ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ఎదుట పార్టీ శ్రేణులు సంబురాలు నిర్వహించారు. నాయకులు రజనీకాంత్‌రెడ్డి, కౌన్సిలర్లు నాయకం లక్ష్మణ్, యోగీశ్వర్, సోమిరెడ్డి, అం జి, బయ్యరం ఇస్తారి, మోయిజ్ పాల్గొన్నారు.

కోహెడలో పటాకులు కాల్చుతున్న నాయకులు

ఉత్సవాలకు ఎమ్మెల్యేకు ఆహ్వానం

ఎమ్మెల్యేకు ఆహ్వాన పత్రాన్ని అందజేస్తున్న రజక సంఘం నాయకులు

చేర్యాల, అక్టోబర్ 30 : చేర్యాల పట్టణంలో నవంబర్ 22 నుంచి 26వ తేదీ వరకు నిర్వహించే శ్రీ మడేలయ్య విగ్రహ ప్రతిష్ఠాపనోత్సవాలకు హాజరు కావాలని కోరుతూ జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డికి బుధవారం జనగామలోని ఆయన నివాసంలో రజక సభ్యులు ఆహ్వాన పత్రాన్ని అందజేశారు. బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు ముస్త్యాల బాల్ నర్సయ్య, రజక సంఘం మండల అధ్యక్షుడు శివగారి అంజయ్య, పట్టణ అధ్యక్షుడు తుమ్మలపల్లి సంజీవులు, నాయకులు శనగరం మల్లయ్య, రాచకొండ శ్రీనివాస్, బస్వరాజు యాదగిరి, గుడ్ల చంద్రం, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

కబడ్డీలో హుస్నాబాద్‌కు గోల్డ్ మెడల్

కబడ్డీ పోటీల్లో విజేతగా నిలిచిన హుస్నాబాద్ మండల జట్టు

హుస్నాబాద్‌టౌన్, అక్టోబర్ 30: 68వ పాఠశాల క్రీడాసమాఖ్య సిద్దిపేట జిల్లా స్థాయి అండర్ 17 బాలుర కబడ్డీలో హుస్నాబాద్ మండల జట్టు గోల్డ్‌మెడల్ సాధించింది. దుబ్బాకతో ఉత్కంఠ భరితంగా జరిగిన ఫైనల్ పోటీల్లో హుస్నాబాద్ జట్టు విజయం సాధించింది. ఈ సందర్భంగా గెలుపొందిన హుస్నాబాద్ జట్టుకు జిల్లా విద్యాధికారి శ్రీనివాస్ గోల్డ్‌మెడల్ అందజేశా రు. జిల్లా ఎస్జీఎఫ్ కార్యదర్శి అడ్డు సౌందర్య, పీడీ శ్రీనివాస్, అఖిల్ తదితరులు ఉన్నారు.

జాతీయ స్థాయికి ముగ్గురు క్రీడాకారులు ఎంపిక

క్రీడాకారులను అభినందిస్తున్న డీఈవో శ్రీనివాస్‌రెడ్డి

సిద్దిపేట, అక్టోబర్ 30 : వరంగల్ జిల్లాలో ఈ నెల 28వ తేదీ నుంచి 30వ తేదీ వరకు జరిగిన 68వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ పోటీలల్లో భాగంగా అండర్ -17 విభాగంలో జూడో క్రీడలు జరిగాయి. ఈ క్రీడల్లో ఉమ్మడి మెదక్ జిల్లా నుంచి 19 మంది పాల్గొన్న క్రీడాకారులు అత్యంత ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయిలో మెడల్స్ సాధించారు. జాతీయ స్థాయికి ఎంపికైన వారిలో బి.రాఘవ టీఎస్ (-45) వెయిట్ కేటగిరీ, వినీల్ (+100) , బి.రామ్ చరణ్ (-45) వెయిట్ కేటగిరీల విభాగంలో ఎంపికైన క్రీడాకారులు నవంబర్ 7 నుంచి 11 నవంబర్ వరకు జమ్ముకశ్మీర్‌లో ఎంఏ స్టేడియం ఇండోర్‌లో వీరు పాల్గొంటారని జిల్లా ఏజీఎఫ్ సెక్రెటరీ సౌందర్య తెలిపారు. క్రీడాకారులను జిల్లా విద్యాధికారి శ్రీనివాస్ రెడ్డి అభినందించారు.

లింగాపూర్ చెక్‌డ్యామ్ పరిశీలన

లింగాపూర్‌లో దెబ్బతిన్న చెక్‌డ్యామ్ కాజ్‌వేను పరిశీలిస్తున్న ఇరిగేషన్ అధికారులు

మద్దూరు(ధూళిమిట్ట),అక్టోబర్ 30 : ధూళిమిట్ట మండలంలోని లింగాపూర్‌లో దెబ్బతిన్న చెక్‌డ్యామ్ కాజ్‌వేను బుధవారం ఇరిగేషన్ అధికారులు పరిశీలించారు. దెబ్బతిన్న చెక్‌డ్యామ్ కాజ్‌వే మరమ్మతుల కోసం ప్రతిపాదనలు తయారు చేసి ప్రభుత్వానికి నివేదించనున్నట్లు ఇరిగేషన్ డీఈఈ శ్యాం తెలిపారు. ధూళిమిట్ట, మద్దూరు, కొమురవెల్లి ఏఈఈలు రమేశ్, సతీశ్, శశిధర్, స్థానిక నాయకులు ఉన్నారు.

కేసీఆర్ చరిత్రను చెరిపివేయడం అసంభవం

గజ్వేల్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్

సమావేశంలో మాట్లాడుతున్న ఏఎంసీ మాజీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్

గజ్వేల్, అక్టోబర్ 30: ప్రాణత్యాగానికి సిద్ధపడి తెలంగాణ సాధించిన కేసీఆర్ పేరును తెలంగాణ చరిత్రలో సువర్ణక్షరాలతో ప్రజలు లిఖించారని, కేసీఆర్ పేరును చెరిపేయడం ఎవరితరం కాదని వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్ అన్నారు. ఈసందర్భంగా బుధవారం స్థానిక విలేకర్లతో ఆయన మాట్లాడారు. సీఎం రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలు ఆయన అవివేకానికి నిదర్శమన్నారు. అసలు కేసీఆర్ లేకుంటే తెలంగాణే లేదని, రాష్ట్రం లేకుంటే మరో పది జన్మలైనా రేవంత్‌రెడ్డి సీఎం కాలేకపోయేవారన్నారు. సమావేశంలో మండల ప్రధాన కార్యదర్శి పాల రమేశ్‌గౌడ్, మాజీ కో-అప్షన్ సభ్యులు అహ్మద్, నాయకులు శివకుమార్, శ్రీనివాస్ ఉన్నారు.

బీఆర్ఎస్వీ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ముట్టడి

కలెక్టరేట్ ఎదుట ధర్నా చేస్తున్న బీఆర్ఎస్వీ నాయకులు

సిద్దిపేట కలెక్టరేట్, అక్టోబర్ 30 : తెలంగాణ వ్యాప్తంగా పెండింగ్‌లో ఉన్న ఫీజ్ రీయింబర్స్‌మెంట్ డబ్బులు వెంటనే విడుదల చేయాలని బీఆర్ఎస్వీ నాయకులు డిమాండ్ చేశారు. బుధవారం ఫీజ్ రీయింబర్స్‌మెంట్ విడుదల చేయాలని బీఆర్ఎస్వీ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట ధర్నా చేశారు. అనంతరం డీఐఈవోకి వినతిపత్రం సమర్పించారు. బీఆర్ఎస్వీ జిల్లా అధ్యక్షుడు రెడ్డి యాదగిరి, రాష్ట్ర ఉపాధ్యక్షుడు నవీన్, నియోజకవర్గ అధ్యక్షుడు శ్యామ్, నాయకులు పాల్గొన్నారు.

మాలల హక్కులను కాల రాస్తున్న సీఎం



మిరుదొడ్డిలో మాట్లాడుతున్న గుడుముల సత్తయ్య

మిరుదొడ్డి, అక్టోబర్ 30 : మాలల హక్కులను కాల రాస్తున్న వారిపై ఉద్యమం చేయడం తప్పని సరి అంటూ మాల మహానాడు జిల్లా కన్వీనర్ గుడుముల సత్తయ్య అన్నారు. బుధవారం మిరుదొడ్డిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎస్సీల మధ్య చిచ్చు పెడుతూ బీజేపీ, కాం గ్రెస్ పార్టీలు పబ్బం గడుపుకోవాలని చూస్తున్నాయని మండిపడ్డారు. మాలల పట్ల దేశ ప్రధాని మోదీ, సీఎం రేవంత్‌రెడ్డి సవతితల్లి ప్రేమను చూపుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సమావేశంలో మాల మహానాడు నాయకులు రాజేశం, సుదర్శన్, రోశయ్య, ప్రవీణ్, సాయి కుమార్, కిష్ట య్య, స్వామి, నర్సింహులు పాల్గొన్నారు.

పౌరుల హక్కులకు విఘాతం కలిగిస్తే చర్యలు

చేర్యాల, అక్టోబర్ 30 : మండలంలోని ముస్త్యాలలో బుధవారం పౌర హక్కుల దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఎస్సై నరేందర్ మాట్లాడుతూ పౌరుల హక్కులను కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. కార్యక్రమంలో టైపిస్ట్ రవీందర్, గ్రామ కార్యదర్శి నరేశ్, గ్రామ పెద్దలు, అంబేద్కర్ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

మద్దూరులో..

మద్దూరు(ధూళిమిట్ట), అక్టోబర్ 30: భారత రాజ్యాంగం పౌరులకు ప్రసాదించిన హక్కులకు విఘాతం కల్పిస్తే చట్టపరమైన చర్యలు తీసుకోనున్నట్లు మద్దూరు ఎస్సై షేక్ మహబూబ్ అన్నారు. ధూళిమిట్ట మండలంలోని తోర్నాల, మద్దూరు మండలంలోని లక్కపల్లి గ్రామాల్లో పౌర హక్కుల దినోత్సవాన్ని నిర్వహించారు. హెడ్‌కానిస్టేబుల్ నాగిరెడ్డి, రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

లక్ష్మీదేవిపల్లిలో ..

నారాయణరావుపేట, అక్టోబర్ 30 : మండల పరిధిలోని లక్ష్మీదేవిపల్లిలో సీనియర్ అసిస్టెంట్ మధు ఆధ్వర్యంలో పౌర హక్కుల దినోత్సవాన్ని నిర్వహించారు. ప్రతి ఒక్కరూ అంటరానితనం నిషేధించాలని, కుల మత బేధాలు లేకుండా చూడాలని గ్రామస్తులను కోరారు. కార్యదర్శి రేఖ పాల్గొన్నారు.

ఇందూర్‌లో జాతీయ ఐక్యతా దినోత్సవం

సిద్దిపేట అర్బన్, అక్టోబర్ 30 : సిద్దిపేట పట్టణ శివారులోని ఇందూర్ ఇంజినీరింగ్ కళాశాలలో జాతీయ ఐక్యతా దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ వీపీ రాజు మాట్లాడుతూ.. సర్దార్ వల్లభాయ్ పటేల్ జన్మదినం పురస్కరించుకొని జాతీయ ఐక్యతా దినోత్సవాన్ని జరుపుకొంటున్నామని తెలిపారు. ప్రోగ్రామ్ ఆఫీసర్ రామ్ చందర్, పీఆర్‌వో రఘు పాల్గొన్నారు.

నారాయణరావుపేట : లక్ష్మీదేవిపల్లిలో పౌర హక్కుల దినోత్సవంలో పాల్గొన్న గ్రామస్తులు

దళారులను నమ్మి మోసపోవద్దు

అక్కన్నపేట: గోవర్ధనగిరిలో కొనుగోలు కేంద్రంలో తూకం వేస్తున్న పీఏసీఎస్ చైర్మన్ శివయ్య

తొగుట, అక్టోబర్ 30 : తొగుట మండల కేంద్రంలోని వర్ధరాజ్‌పల్లి, గోవర్ధనగిరి, ఘణపూర్, బండారుపల్లి, చందాపూర్ గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను సొసైటీ చైర్మన్ హరికృష్ణారెడ్డి ప్రారంభించారు. కొనుగోలు కేంద్రాల వద్ద ఎలాంటి సమస్యలు ఏర్పకుండా తగిన జాగ్రత్తలు తీసుకుంటామని తెలిపారు. ఎంపీడీవో శ్రీనివాస్, మండల వ్యవసాయ అధికారి మోహ న్, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు జీడిపల్లి రాంరెడ్డి, వైస్ చైర్మన్ యదగిరి, మాజీ రైతు బంధు అధ్యక్షుడు కనకయ్య, కంది రాంరెడ్డి, శరత్, సుభాష్‌గౌడ్, రాంబాబు పాల్గొన్నారు.

అక్కన్నపేటలో..

అక్కన్నపేట, అక్టోబర్ 30 : ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని హుస్నాబాద్ సింగిల్ విండో చైర్మన్ బొలిశెట్టి శివయ్య అన్నారు. మండలంలోని గోవర్ధనగిరిలో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. దళారులు మాటలు నమ్మి మోసపోవద్దునన్నారు. ఐకేపీ ఏపీఎం శ్రీనివాస్, జంగపల్లి అయిలయ్య, సీసీ రాజు, గ్రామ పంచాయతీ కార్యదర్శి సుభాశ్, వీవో అధ్యక్షులు శ్రీలత, మమత, వీవోఏలు సంతోష, కవిత, రైతులు పాల్గొన్నారు.

గజ్వేల్‌లో..

గజ్వేల్, అక్టోబర్ 30 : దళారులను నమ్మి మోసపోవద్దని ఏఎంసీ చైర్మన్ వంటేరు నరేందర్‌రెడ్డి అన్నారు. కాటన్ మార్కెట్‌ను సందర్శించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. కార్యదర్శి జాన్‌వెస్లీ, వైస్ చైర్మన్ సర్ధార్‌ఖాన్, సూపర్‌వైజర్ మహిపాల్ పాల్గొన్నారు.

కుటుంబ సర్వేపై శిక్షణ

ధూళిమిట్టలో సూచనలిస్తున్న తహసీల్దార్ మధుసూదన్

మద్దూరు(ధూళిమిట్ట), అక్టోబర్ 30 : మద్దూరు, ధూళిమిట్ట మండల కేంద్రాల్లో త్వరలో చేపట్టనున్న సమగ్ర కుటుంబ సర్వేపై బుధవారం ఎన్యూమరేటర్లకు శిక్షణా కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మద్దూరు, ధూళిమిట్ట తహసీల్దార్లు రహీం, మధుసూదన్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు సమగ్ర సర్వేను పారదర్శకంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. ఎంపీడీవో రామ్మోహన్, ఏపీఎం బాబురావు, పంచాయతీ కార్యదర్శులు, అం గన్‌వాడీ టీచర్లు, సీఏలు పాల్గొన్నారు.

అక్కన్నపేటలో..

అక్కన్నపేట, అక్టోబర్ 30 : రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు నవంబర్ 6వ తేదీ నుంచి మండల వ్యాప్తంగా ఇంటింటా సమగ్ర కుటుంబ సర్వే జరుగుతుందని ఎంపీడీవో భానోతు జయరాం, తహసీల్దార్ అనంతరెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని రైతు వేదికలో పంచాయతీ కార్యదర్శులు, అంగన్‌వాడీ టీచర్లు, ఐకేపీ వీవోఏలకు ఒక్క రోజు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్యూమరేటర్లకు నమూనా సర్వే పత్రాలను అందజేశారు. ఎంపీవో మోహన్, పలుశాఖల సిబ్బంది పాల్గొన్నారు.

సర్వేను విజయవంతం చేయాలి

బెజ్జంకి, అక్టోబర్ 30 : సమగ్ర ఇంటింటా సర్వేను విజయవంతం చేయాలని తహసీల్దార్ శ్రీనివాస్‌రెడ్డి కోరారు. మండల పరిషత్ కార్యాలయంలో సర్వేపై ఒక్క రోజు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామాల్లో సమాచారాన్ని ప్రజలకు ముందస్తుగా అందించి, సర్వేకు సహకరించే విధంగా అధికారులు, సిబ్బంది పనిచేయాలని కోరారు. ఎంపీడీవో ప్రవీణ్, అధికారులు, ఎన్యూమరేటర్లు పాల్గొన్నారు.

సామాజిక, ఆర్థిక సర్వేపై నిర్లక్ష్యం వద్దు

మిరుదొడ్డి, అక్టోబర్ 30 : సామాజిక, ఆర్థిక, కుల గణన సర్వేపై అధికారులు నిర్లక్ష్యం వహించొద్దని మిరుదొడ్డి తహసీల్దార్ వీరేశ్ అన్నారు. బుధవారం మిరుదొడ్డిలో ఆయా శాఖల అధికారులతో శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. అధికారులు సమన్వయంతో పని చేసి సమగ్రంగా ఇంటింటా కుటుంబ సర్వేను విజయవంతం చేయాలని పేర్కొన్నారు. ఎంపీడీవో గంగుల గణేశ్‌రెడ్డి, ఆర్ఐ రాజ్ కుమార్, ఎంపీవో జహీరొద్దీన్, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

క్రమశిక్షణే లక్ష్యసాధనకు తొలిమెట్టు

విద్యార్థులతో మాట్లాడుతన్న ఎస్సై కృష్ణారెడ్డి

బెజ్జంకి, అక్టోబర్ 30: విద్యార్థి దశలో విద్యార్థుల క్రమశిక్షణ లక్ష్యసాధనలో తొలిమెట్టు మాదిరిగా పని చేస్తుందని ఎస్సై కృష్ణారెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని కస్తూర్బాగాంధీ విద్యాలయంలో బుధవారం మహిళాల చట్టాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రత్యేకాధికారి శ్వేత, ఏఎస్ఐ శంకర్‌రావు, షీటీం బృంద సభ్యులు కిషన్, మమత, వీణకుమారి, ప్రవీణ్, లక్ష్మీ నారాయణ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మిల్లుల యాజమాన్యం ధాన్యాన్ని దింపుకోవాలి

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ మనుచౌదరి

సిద్దిపేట కలెక్టరేట్, అక్టోబర్ 30: మిల్లులకు వచ్చే ధాన్యాన్ని ఎలాంటి ఆలస్యం చేయకుండా దింపుకోవాలని కలెక్టర్ మనుచౌదరి రైస్ మిల్లర్ల అసోసియేషన్ ప్రతినిధులకు సూచించారు. బుధవారం కలెక్టరేట్‌లో కలెక్టర్ మనుచౌదరి రైస్ మిల్లర్ల అసోసియేషన్ ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. బ్యాంక్ గ్యారెంటీ, సెక్యూరిటీ డిపాజిట్ విషయంలో ఏమైనా సందేహాలు ఉన్నచో మిల్లర్లకు సహకరించాలని లీడ్ బ్యాంక్ మేనేజర్ హరిబాబ్‌కు కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా పౌరసరఫరా ల అధికారి తనూజ, జిల్లా మేనేజర్ ప్రవీణ్, మిల్లర్ల ప్రతినిధులు పాల్గొన్నారు.

ఉద్యోగ విరమణ వీడ్కోలు

సిద్దిపేట టౌన్, అక్టోబర్ 30 : సిద్దిపేట ఆర్టీసీ డిపోలో విధులు నిర్వహిస్తున్న కమల, నర్సింహులు, కిషన్, నీలిమాదేవి బుధవారం ఉద్యోగ విరమణ పొందారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ మున్సిపల్ చైర్మన్ రాజనర్సు హాజరయ్యారు. డిపో మేనేజర్ సుఖేందర్‌రెడ్డి, ఆర్టీసీ సిబ్బంది పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న మాజీ మున్సిపల్ చైర్మన్ రాజనర్సు

పటాకులు కాల్చడంతో జాగ్రత్తలు పాటించాలి

సిద్దిపేట టౌన్,అక్టోబర్ 30 : పటాకులు కాల్చేవారు జాగ్రత్తగా ఉండాలి..ప్రమాదం జరిగితే వెంటనే 108 అంబులెన్సులకు సమాచారం ఇవ్వాలని ఉమ్మడి మెదక్ జిల్లా ప్రోగ్రామ్ మేనేజర్ జనార్దన్ కోరారు. దీపావళి పండుగను పురస్కరించుకొని జనార్దన్ మాట్లాడుతూ దీపావళి పండుగ సమయంలో పటాకులు కాల్చే ఈ సందర్భంలో మన నిర్లక్ష్యం, అజాగ్రత్త ప్రమాదాలు జరిగే అవకాశాలు ఉన్నాయన్నారు. రాష్ట్ర వ్యాప్తం గా అత్యవసర చికిత్స బృందం ప్రతి మండలంలో అందుబాటులో ఉంటారన్నారు. ప్రమాదం జరిగిన వెంటనే 108కి సమాచారం అందించాలని సూచించారు.

సిద్దిపేట మార్కెట్‌లో పండుగ సామగ్రి కొనుగోలు చేస్తున్న ప్రజలు. - సిద్దిపేట టౌన్

కులగణనను పక్కాగా నిర్వహించాలి

దుబ్బాక, అక్టోబర్ 30 : కుల గణనను ఎలాంటి తప్పులు లేకుండా పక్కాగా నిర్వహించాలని దుబ్బాక తహసీల్దార్ సంజీవ్ కుమార్ సూచించారు. బుధవారం దుబ్బాక ఐవోసీ కార్యాలయంలో మున్సిపల్, మండల స్థాయి అధికారులు, మాస్టర్ ట్రైనర్లతో అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కుల గణన సక్రమంగా నిర్వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రమేశ్, ఎంపీడీవో భాస్కరశర్మ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ అధినేతను కలిసిన బాల్‌రెడ్డి

బాల్‌రెడ్డిని అభినందిస్తున్న బీఆర్ఎస్ అధినేత కేసీఆర్

వర్గల్, అక్టోబర్ 30 : వర్గల్ మండల పరిషత్ మాజీ ఉపాధ్యక్షుడు బీఆర్ఎస్ నేత కడపల బాల్‌రెడ్డి బుధవారం బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌ను ఎర్రవల్లి ఫాంహౌస్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈసందర్భంగా దీపావళి శుభాకాంక్షలు తెలిపారు.

భగవద్గీతపై ప్రచారం

శనిగరంలో భగవద్గీత పుస్తకాలు పంపిణీ చేస్తున్న సభ్యులు

కోహెడ, అక్టోబర్ 30 : కోహెడ మండలం తంగల్లపల్లి, శనిగరం గ్రామాల్లో భగవద్గీత ప్రచారం సభ్యులు బుధవారం ప్రజలకు అవగాహన కల్పించారు. భగవద్గీత పుస్తకాలను ఉచితంగా పంపిణీ చేశారు. కార్యక్రమంలో రాజు, కిష్ణవేని, ఓంప్రకాశ్, దేవేంద్ర, పంచాక్షరి, గిరి, రవీందర్‌రెడ్డి, సద్గుణ తదితరులు ఉన్నారు.

కానిస్టేబుల్ ఔదార్యం

చేర్యాల, అక్టోబర్ 30 : మతిస్థితిమితం లేని అనాథ మహిళను అనాథ ఆశ్రమంలో చేర్పించి ఓ కానిస్టేబుల్ తన ఔదర్యాన్ని చాటుకున్నారు. చేర్యాల పట్టణంలో కొన్నేండ్లుగా రోడ్ల వెంబడి మతిస్థితిమితం లేని స్థితిలో తిరుగుతున్న ఓ అనాథ మహిళను గుర్తించిన మండలంలోని చుంచనకోటకు చెందిన అక్బర్‌బాషా ఆమె దీన స్థితిపై స్థానిక కానిస్టేబుల్ మంతపురి కరుణాకర్‌కు సమాచారం అందించారు. చేర్యాల ఎస్సై నీరేశ్ సూచన మేరకు కానిస్టేబుల్ ఆ మహిళను యాదాద్రి-భువనగిరి జిల్లాలోని 'అమ్మనాన్న' అనాథ ఆశ్రమంలో చేర్పించారు. అనాథ మహిళ పట్ల కానిస్టేబుల్ కరుణాకర్ చూపిన ఔదార్యాన్ని పలువురు ప్రత్యేకంగా అభినందించారు.

పాత వస్తువులు ఉంటే ఇవ్వండి..

హుస్నాబాద్‌టౌన్, అక్టోబర్ 30: మీ ఇంట్లో పనికిరాని పాతవస్తువులను మా ట్రిపుల్‌ఆర్ కేంద్రానికి ఇవ్వాలని మున్సిపల్‌చైర్‌పర్సన్ ఆకుల రజితావెంకన్న కోరారు. స్వచ్ఛ దివాళి-శుభ దివాళి కార్యక్రమంలో భాగంగా బుధవారం ట్రిపుల్ ఆర్ కేంద్రం వద్ద పాతవస్తువులను సేకరించారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ మాట్లాడుతూ పాత వస్తువులను మాకిస్తే ఉపయోగం ఉన్నవారికి ఇస్తామని తెలిపారు. కమిషనర్ మల్లికార్జున్, వైస్‌చైర్‌పర్సన్ అయిలేని అనిత, కౌన్సిలర్ దొడ్డి శ్రీనివాస్, శానిటరీ ఇన్స్పెక్టర్ బాల ఎల్లం, వనమహోత్సవ సూపర్‌వైజర్ శంకర్, ఎన్విరాన్‌మెం ట్ ఇంజినీర్ రవికుమార్ ఉన్నారు.

సోదరాభావంతో కలిసి మెలిసి ఉండాలి

అక్కన్నపేట, అక్టోబర్ 30: కుల, మతాలకు అతీతంగా ప్రతి ఒక్కరూ సోదరాభావంతో కలిసిమెలిసి ఉండాలని తహసీల్దార్ అనంతరెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీ అంబేద్కర్ కమ్యూనిటీ హాల్ వద్ద సివిల్ రైట్స్‌డే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఒకరినొకరు గౌరవించుకుంటూ సంతోషంగా జీవించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై విజయ భాస్కర్, ఎంపీడీవో భానోతు జయరాం, ఎంపీవో మోహన్, గిర్దావర్ జాహెద్, పంచాయతీ కార్యదర్శి లక్ష్మీకాంతారావు, గ్రామస్తులు పాల్గొన్నారు.

గురువులు మార్గదర్శకులు

చేర్యాల, అక్టోబర్ 30 : గురువులు సమాజ మార్గదర్శకులని, సమాజానికి సేవలందించే అన్ని రకాల ప్రజలను తీర్చిదిద్దేది ఉపాధ్యాయులని రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత పరిషత్ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుళ్లపల్లి తిరుమల కాంతికృష్ణ అన్నారు. బుధవారం మండలంలోని ముస్త్యాల ఉన్నత పాఠశాలలో హెచ్ఎం పద్మలత అధ్యక్షతన హిందీ ఉపాధ్యాయురాలు మోహినీబాయి ఉద్యోగ విరమణ సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం మోహినీబాయిని ఉపాధ్యాయులు, విద్యార్థులు సన్మానించారు.

ఆలయ భూమిని కాపాడాలి

గజ్వేల్, అక్టోబర్ 30 : మున్సిపల్ పరిధిలోని గుండన్నపల్లి గ్రామ నల్లపోచమ్మ ఆలయ భూమిని కాపాడాలని గ్రామస్తులు కోరుతున్నారు. కొనేండ్లుగా గ్రామానికి చెందిన తిరుపతమ్మ తన భూమిలోని కొంత భాగాన్ని ఆలయం కోసం ఇవ్వగా, అదే ప్రదేశంలో ఆలయ నిర్మాణ పనులు చేపడుతున్నారు. కొంత మంది రియల్ ఎస్టేట్ వ్యాపారులు ఆలయ భూమిని కబ్జా చేయాలని చూస్తున్నారని ఆరోపించారు.